జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం, మే 13, 2024 పేజీలు : 5



2లో..

## పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పోలింగ్ సిబ్బందితో కలిసి రాత్రి భోజనం చేసిన జిల్లా కలెక్టర్

## దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం ఆటోల ఏర్పాటు

- ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..
- ఎన్నికల ప్రాసెస్ సిస్టమేటిక్ గా జరిగింది
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- వెలిచాల, వెదిరలో మోడల్ పోలింగ్ స్టేషన్ల పరిశీలన



కరీంనగర్, మే 12, (ప్రజాజ్యోతి): ఎన్నికల ప్రాసెస్ చాలా సిస్టమేటిక్ గా స్మూత్ గా జరిగింది.. చాలా హ్యాపీగా ఉందని జిల్లా కలెక్టర్ సత్పతి పేర్కొన్నారు. సోమవారం పోలింగ్ ప్రక్రియ కూడా బాగా జరిగేలా చూడాలని సిబ్బందికి సూచించారు.. ఆదివారం రాత్రి రామడుగు మండలం వెలిచాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆదర్శ మహిళ పోలింగ్ స్టేషన్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్లో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే వెదిర గ్రామంలో దివ్యాంగుల మోడల్ పోలింగ్ స్టేషన్ ను వారు పర్యవేక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగులు, వయోవృద్ధులు, గర్భిణీలు ఇబ్బందులు పడకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా పోలింగ్ బూతుల వారీగా ఆటోలను ఏర్పాటు చేశామని తెలిపారు. దీనిపై గ్రామాల్లో సిబ్బంది విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ అవకాశాన్ని మిగతా 2లో..



# పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- 2 అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 547 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణ
- పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి
- ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు
- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద పోలింగ్ సామాగ్రి పంపిణీ వేళ అప్రమత్తంగా ఉండాలి
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి
- సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ సెగ్మెంట్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల తనిఖీ



రాజన్న సిరిసిల్ల, మే 12, (ప్రజా నావ): రాజన్న సిరిసిల్ల జిల్లాలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి సిరిసిల్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వేములవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈ.వి.ఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ మిగతా 2లో..

## నేడే పోలింగ్ విజేతలేవరో



- ఎంపీ సీటు దక్కేది ఎవరికో..?
- హోరా హోరీగా సాగిన ప్రచారం
- విమర్శనాస్త్రాలే ప్రధానంగా సాగిన ప్రచార సరళి.

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: లోక్ సభ ఎన్నికల అసలు పర్వం నేడు జరుగనుంది. దాదాపు ఇరవై రోజులకు పైగానే ప్రచార హోరును సాగించిన అభ్యర్థుల భవితవ్యాన్ని నేడు ఓటరు నిర్దేశించనున్నాడు. గతంలో జరిగిన దానికి భిన్నంగా ఈ సారి ఎన్నికల ప్రచారం కొనసాగింది. ప్రధాన పార్టీలైన బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ లు ప్రజా సంక్షేమం, అభివృద్ధి విషయాలకు తక్కువ ప్రాధాన్యతనిస్తూ, ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు, అధి నాయకులపైనే విమర్శనాస్త్రాలు సంధిస్తూ ప్రచార సరళిని కొనసాగించారు. అభివృద్ధి చేసింది తామంటే తామేనని పేర్కొంటూ ప్రచారాన్ని సాగిస్తున్న అభ్యర్థులను చూసి ప్రజలు ముక్కున వేలేసుకునేలా చేశారు. కళ్ల ముందు సమస్యలు ఎక్కడివక్కడే కనిపిస్తుంటే అభివృద్ధి చేశామని మిగతా 2లో..



## ఓటు... మరువకు!

- ఓటే వజ్రాయుధమని మరువకు
- మనల్ని పాలించేవారిని ఎన్నుకునే సమయం ఇదే..
- రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటరుకు వజ్రాయుధం
- ఒక్క ఓటే అని వదిలేస్తే ఫలితాలు తారుమారు
- నేడు పార్లమెంట్ ఎన్నికల పోలింగ్

జగిత్యాల ప్రతినిధి / మెట్ పల్లి, మే 12 (ప్రజా జ్యోతి) : ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు. ప్రతి ఒక్కరు తన ఓటును ప్రలోభాలకు గురి కాకుండా నిర్భయంగా వినియోగించుకోవాలి. ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలి. ఓటు హక్కు ఎంతో పవిత్రమైనది దానికి ఎంతో సార్థకత ఉంటుంది. విలువైన ఓటును నోటుకు అమ్ముకోవద్దు. ఓటు విలువైన ఆయుధం. ప్రజల చేత, ప్రజల కొరకు పనిచేసే ప్రజా ప్రభుత్వమే 'ప్రజాస్వామ్యం'. మన దేశం సర్వ స్వతంత్ర, లౌకిక, సామ్యవాద, సర్వసత్తాక, ప్రజాస్వామిక దేశం. దేశంలోని ప్రతి ఒక్కరూ సమానం. అందరికీ సమాన స్వేచ్ఛ, హక్కులు రాజ్యాంగం ప్రకారం ఉంటాయి. దేశ చరిత్రను మార్చేది ఓటు. 1907లో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా వేసిన 'రాయల్ కమిషన్' సిఫారసుల ఆధారంగా 1909 'కౌన్సిల్ చట్టం' ప్రాతిపదికన భారతీయులకు తొలిసారిగా ఓటు హక్కు కల్పించారు. దీనిని మరింతగా విస్తృత పరిచి 1935 భారత ప్రభుత్వ మిగతా 2లో..



## పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

మొదటిపేజీ తరువాయి..

ఈవీఎం యంత్రాలు, రిజర్వుపోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మీడియాతో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి మాట్లాడుతూ, మన జిల్లాలో ఉన్న 2 అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మొత్తం 547 పోలింగ్ కేంద్రాలలో 4 లక్షల 72 వేలకు పైగా ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తప్పనిసరిగా మే 13న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన చల్లని త్రాగునీరు, క్యూలైన్ల వద్ద టెంట్లు, టాయిలెట్ ఇతర వసతులు కల్పించామని అన్నారు. దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్, ట్రై సైకిళ్లు ఏర్పాటు చేశామని అన్నారు. వేసవి దృష్ట్యా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేకంగా కూలర్ ఏర్పాటు చేశామని, పారామెడికల్ బృందాలు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అందుబాటులో ఉన్నాయని, వీరికి అదనంగా మొబైల్ పారామెడికల్ బృందాలను సైతం సిద్ధం చేశామని కలెక్టర్ పేరు కొన్నారు. జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలు మన పోలీసు అధికారుల తో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. 50 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించామని అన్నారు. వేసవిలో ఎండల దృష్ట్యా భారత ఎన్నికల కమిషన్ పోలింగ్ సమయాన్ని సాయంత్రం 6 గంటల వరకు పొడగించిందని, సిరిసిల్ల వేములవాడ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ ముగిసిన తర్వాత రిసెప్షన్ కేంద్రాల వద్ద పోలింగ్ సామాగ్రి సేకరించి వాటిని కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కాలేజీలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములకు తరలిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా విస్తృతంగా ఓటు ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ లైవ్ సెక్టర్ ఆఫీసర్ జిపిఎస్ ట్రాకింగ్ వాహనాల వివరాలు పరిశీలించారు





# ఓటు... మరువకు!

మొదటిపేజీ తరువాయి

చట్టం ద్వారా ఈ హక్కును 10.6 శాతానికి పెంచారు. రాజ్యాంగ పరిషత్, ఎన్నికల సందర్భంగా 28.5 శాతం ప్రజలకు దీనిని విస్తరింప చేశారు. ప్రజాస్వామ్య విధానానికి కట్టుబడి భారత రాజ్యాంగం భారత పౌరులకు సార్వత్రిక వయోజన ఓటు హక్కును కల్పించింది. ప్రజాస్వామ్యంలో సమానత్వ సూత్రాన్ని అనుసరించి 352 అధికరణ ప్రకారం కుల, మత, వర్గ, వర్ణ, జాతి, ప్రాంతం, లింగ భేదాలు వంటి తేడాలతో ఏ ఒక్కరికీ ఓటు హక్కు నిరాకరించకూడదంటూ నిబంధనలు జారీ చేసింది.

**సార్వత్రిక వయోజన ఓటు హక్కు**

ప్రజా స్వామ్యంలో 326వ అధికరణ ప్రకారం 'సార్వత్రిక వయోజన ఓటు హక్కు' కల్పించింది. 1988లో 61వ రాజ్యాంగ సవరణ ద్వారా అప్పటి ప్రధాని రాజీవ్‌గాంధీ ప్రభుత్వం ఓటు హక్కు వయో పరిమితిని 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించింది. ప్రజాస్వామ్య మనుగడ కాపాడుకోవడానికి 'ఓటు' అనే రెండక్షరాలకు దేశ చరిత్రనే మార్చేస్తుంది. అందుకే దేశంలోని ప్రతి ఒక్కరికి ఆర్టికల్ 326 ప్రకారం కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష, అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులందరికి ఓటు హక్కు కల్పించారు. దీంతో సమర్థులైన పాలకులను ఎన్నుకునే అవకాశం ఉంది. ఓటును దుర్వినియోగం చేయకుండా సమర్థ నాయకుడిని ఎన్నుకోవాలి.

**ఓటు విలువ తెలుసుకోవాలి**

ఓటు.. పౌరుడి అస్తిత్వానికి ప్రతీక. ప్రపంచ స్థితి, గతులను మార్చే శక్తి ఓటుకు ఉన్నది. ఒక వ్యవస్థకు ప్రజా ప్రతినిధి ఎంత అవసరమో, ఆ ప్రజా ప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరం. కానీ చాలామంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి, సమాజం పురోగతి సాధించాలి, మనం బాగుపడాలి అనే తాపత్రయం ఉండడమే కాదు ఓటూ ముఖ్యమే. అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణకోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి. వాస్తవానికి ఓటు వేయకపోతే మీరు లెక్కలో లేనట్లే. జన సామాన్యంలో కూడా ఈ అభిప్రాయం బలంగా ఉంది. అన్నీ తెలిసిన వాళ్లు, విద్యావంతులు కూడా ఓటు హక్కును వినియోగించుకోవడం లేదు. ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని గౌరవించాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉంది. దీనిని ప్రజాస్వామ్య సంస్కారంగా పేర్కొంటారు.

**ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగించుకోవాలి**

**-అరిగెల రాకేష్, యువకుడు, మెట్ పల్లి, జగిత్యాల జిల్లా**

ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే ప్రతి పౌరుడు తన అంతరంగంలో ప్రజాస్వామిక సంస్కారాన్ని అలవరుచుకోవలసి ఉంటుంది. ప్రజాస్వామ్య సంస్కారం బయట ఎక్కడి నుంచో వచ్చింది కాదు. మనలో నుంచే వచ్చిందని అన్నారు జాతిపిత మహాత్మాగాంధీ. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే పౌరులు తమ బాధ్యత గురించి తెలుసుకోవాలి అందుకే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి.

**ఎన్నికల్లో ప్రలోభాలకు గురికావద్దు**

**-నాగుల రంజీత్, యువకుడు, మెట్ పల్లి, జగిత్యాల జిల్లా**

సమాజంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి మంచి నాయకులను ఎన్నుకోవాలి. ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి. పని చేసే ప్రభుత్వం ఏర్పాటు చేసుకునేందుకు నిజాయితీపరులైన నాయకులను ఎన్నుకోవాలి. ప్రతి పౌరుడూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఎన్నికల్లో వంద శాతం ఓటు నమోదు అవడానికి ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలి.

## పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -12: ఆదివారం రాత్రి పెద్దపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల సంఖ్య 40, 41లను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్మా ట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేశామని అన్నారు. పోలింగ్ సందర్భంగా ఉదయమే నిర్దేశిత సమయంలోగా మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా, త్వరగా ఓటు వేసి వెళ్ళే విధంగా ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగ ఓటర్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద దివ్యాంగుల కోసం ట్రై సైకిళ్లు, ర్యాంపులు ఏర్పాటు చేశామని వాటిని పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం



పోలింగ్ సిబ్బంది కోసం కలెక్టర్ తన ఇంటి నుండి స్వయంగా తయారు చేయించి తీసుకొచ్చిన భోజనాన్ని పోలింగ్ సిబ్బందికి వడ్డించి వారితో కలిసి భోజనం చేసారు. ఈ సందర్భంగా వారితో ముచ్చటించి, ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని, చిరుధాన్యాలతో కూడిన పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు. ఈ తనిఖీలో మునిసిపల్ కమిషనర్ వెంకటేష్, జిల్లా కలెక్టర్ వెంట బూత్ స్థాయి అధికారులు బి.వనజ, ఏ. పద్మ, సంబంధిత అధికారులు



## దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం ఆటోల ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..

వినియోగించుకునేలా చూడాలని పేర్కొన్నారు. సిబ్బంది పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తయ్యేలా కృషి చేయాలని తెలిపారు. మహిళా మోడల్ పోలింగ్ స్టేషన్ లో మొదట ఓటు హక్కు వినియోగించుకున్న యాభై మంది మహిళలకు పూలు పండ్ల మొక్కలను అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఎంపీడీవో రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# నేడే పోలింగ్ విజేతలేవరో

మొదటిపేజీ తరువాయి..

పేర్కొంటున్న నాయకుల తీరు పట్ల ఒకింత అసహనాన్ని వ్యక్తం చేశారు. గత ఎన్నికల సందర్భంగా భారీ బహిరంగ సభలతో బలాన్ని నిరూపించుకునే ప్రయత్నం సాగించిన పార్టీలు, ఈ సారి ఒకటి రెండు మినహా రోడ్ షోలకి ప్రాధాన్యతనిచ్చాయి. గడిచిన పదేళ్లలో భారీ బహిరంగ సభలు, జనసమీకరణ కార్యక్రమాలు నిర్వహించిన ఉద్యమ పార్టీ బిఆర్ఎస్ ఈ సారి రోడ్ షోలకే పరిమితమైంది. వేసవి తాపం ఓ వైపు, తడిచి మోపెడవుతున్న ఖర్చు మరో వైపు చేరి గతంలో కంటే ఈ ఎన్నికల్లో ప్రచార సరళి కొంత మేరకు తగ్గింది. ఇంటింటా ప్రచారం పేరిట ప్రధాన పార్టీల కార్యకర్తలు ప్రచారం చేయడం తప్ప అభ్యర్థులు పూర్తి స్థాయిలో ప్రజల్లోకి వెళ్లలేకపోయారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ అభ్యర్థి ప్రకటన విషయంలో జరిగిన జాప్యం కారణంగా బిజెపి, బిఆర్ఎస్ ల కంటే ఆలస్యంగా ప్రచార రంగంలోకి దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముందుగా అభ్యర్థులను ప్రకటించిన బిజెపి, బిఆర్ఎస్ లు ప్రచార కార్యక్రమాలను జోరుగా సాగించాయి. బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఎన్నికల సరళి ప్రారంభం కాకముందు నుంచే నియోజకవర్గంలోని మండలాల్లో పర్యటనలు ప్రారంభించి ప్రజల్లోకి వెళ్లారు. సిట్టింగ్ ఎంపి కావడం, మోడీ ఛరిష్మా తోడపడంతో ఈ సారి ఘన విజయం సాధించడం ఖాయమన్న ధీమాలో బండి సంజయ్ ఉన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారాన్ని కొనసాగించినా, కరీంనగర్ ప్రాంతంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు కారును వీడి, కాంగ్రెస్, బిజెపిల పంచన చేరడం ప్రతికూల అంశంగా పరిణమించనుంది. అయితే తాను ఎంపిగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధితో పాటు రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బిజెపిల పట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకతతో మరోసారి విజయం సాధిస్తానన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావు ఆలస్యంగా ప్రచారాన్ని ప్రారంభించినప్పటికీ, నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు సాగించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర ముఖ్య నేతలతో కలిసి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచారాన్ని కొనసాగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో పాటు రాజేందర్ రావు తండ్రి వెలిచాల జగపతిరావు ఛరిష్మాతో ఈ సారి కరీంనగర్లో కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయమన్న నమ్మకంతో ఉన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు హోరాహోరీగా ప్రచారాన్ని సాగించాయి. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిల అభ్యర్థులు గడ్డం వంశీకృష్ణ, కొప్పుల ఈశ్వర్, గోమాస శ్రీనివాస్లు ఎవరికి వారే గెలుపు ధీమాను వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్ సెగ్మెంట్లోని అసెంబ్లీ నియాజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే ఉండడం. తన తాత వెంకటస్వామి ఛరిష్మాతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడం తన గెలుపుకు దోహదం చేస్తాయని వంశీకృష్ణ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అలే విధంగా కార్మిక నాయకునిగా, మాజీ మంత్రిగా, ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం, సింగరేణి ప్రాంతంలో ఉన్న పరిచయాలు, బిఆర్ఎస్ పాయాంలో జరిగిన అభివృద్ధి తన గెలుపుకు బాటలు వేస్తాయన్న నమ్మకాన్ని బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ వ్యక్తం చేస్తున్నారు. నరేంద్ర మోడీ ఛరిష్మాతో పాటు తన సామాజిక వర్గానికి చెందిన ఓటర్ల బలం, ఎమ్మార్పీఎస్ సహకారంతో ఈ ఎన్నికల్లో పెద్దపల్లిలో ఘన విజయం సాధిస్తానన్న ధీమాతో బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ఉన్నారు. షరామామూలుగానే ఓటర్లకు గాలం ప్రచార సరళి పూర్తయిన అనంతరం పోలింగ్ కు రెండు రోజులు గడువుండడంతో ప్రధాన పార్టీలు షరామామూలుగానే ఓటర్లకు గాలం వేసే యత్నాలు సాగించాయన్న వార్తలు వెలువడుతున్నాయి.

**అందరిదీ గెలుపు మాటే.. మరి ఓటరు ఆలోచనెటో..?**

ఎన్నికల బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులంతా తామే గెలుస్తామని పైకి ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ ఓటరు నాడి ఎలా ఉందోనన్న ఆందోళనలోనే కొనసాగుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వచ్చిన ఫలితాలు, ఇప్పటి పరిస్థితులను బేరీజు వేసుకుంటూ గెలుపోటముల తీరుపై బేరీజు వేసుకుంటున్నారు. ప్రధాన అనుచర గణంతో చర్చలు సాగిస్తూ పోలింగ్ బూత్ల వారిగా ఎలా ఉందోనన్న చర్చలను రాత్రి వరకు కొనసాగించారు. తాము గెలుస్తామంటే, తామని ప్రచార కార్యక్రమాల్లో ఉపన్యాసాలిచ్చిన అభ్యర్థులు, ఆయా పార్టీల భవితవ్యాన్ని నేడు ఓటరు నిర్ణయించనున్నాడు. ఓటింగ్ యంత్రం వరకు వెళ్లే సరికి ఓటరు నాడి ఎలా ఉంటుందో.. ఓటరు వేలు ఎవరికి విజయ వారించునుదో..?.

**సువిశాల మన భారతదేశం లో**
**ప్రపంచ లోనే అతి పెద్దప్రజాస్వామ్య వ్యవస్థ లో**
**నేడు జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలో**
**(13 మే 2024)**

## ప్రతి ఒక్కరు విధిగా ఓటు వెయ్యాలంటు

కాందూరి వేంకటేశ్వర్లు
కవి,రచయిత



ఓటు విలువ తెలిసికొని
ఓటు వేయ కదలిరా సోదరా!
ఓటేనే నీ నీ ఆయుధం రా
ఓటాయుధాన్ని సంధించే
ధీరడవు వీరుడవు నీవేరా !
ఓటు వేయ కదలిరా సోదరా!
ప్రజలే పాలకులైన
ప్రజాస్వామ్య దేశం నీదిరా!
కోటి పనులున్నా
నీ దేశ ప్రగతి కోసం !
ఓటు వేయ కదలిరా సోదరా !
సుపరిపాలన కావాలన్నా
సుభిక్షంగా దేశముండాలన్నా
సుఖ శాంతులతో
నీ దేశం వర్ధిల్లాలన్నా !
ఓటువేయ కదలిరా సోదరా
ఓటు నీ హక్కు రా
రాజ్యాంగ మొసగిన వరమదిరా!
కదం తొక్కి కదలి రా
నీ విధిని నిర్వహించి పోరా!
ఓటు వేయ కదలిరా సోదరా
ప్రజాస్వామ్యం నిలబడాలన్నా
భావి భారతం హాయిగ ఉండాలన్నా
భావి పౌరుల కలలు నెరవేరాలన్నా
దేశ పౌరులంతా పోటీ పడుతూ
ఓటెయ్యాలి రా!ఓటెయ్యాలి రా
ఓటువిలువ తెలిసికొని
ఓటువేయ కదలిరా సోదరా!

## హస్తం గూటికి బీఎస్పీ ముస్తాబాద్ మండల నేతలు

**కండువా కప్పి ఆహ్వానించిన కేకే**



ముస్తాబాద్ మే 12(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో యారిటీ కరుణాకర్,అరుట్ల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండల బీఎస్పీ అధ్యక్షుడు సుడిది నవీన్ తో పాటు 20 మంది బిఎస్పీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు,ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి,మొఱాయిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కుమార్,కుడుకల మల్లేశం మరియు మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు పూర్తి

**1500 మంది పోలీస్ అధికారులు ,సిబ్బంది**
**క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక కేంద్ర బలగాల పహారా**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**







సిరిసిల్ల టౌన్: మే 12(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎస్పి తెలిపారు. జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహించేందుకి వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి సిరిసిల్ల , వేములవాడ పట్టణాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి, బందోబస్తు విధులపై అవగాహన కల్పించడం జరిగిందని,ముఖ్యం ఎన్నికల వేళ రూట్ బందోబస్తు,పోలింగ్ స్టేషన్ బందోబస్తు, పెట్రోలింగ్ పార్టీ పోలీసులు నిర్వహించాల్సిన విధులను తెలియజేయడం జరిగిందన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ఏదైనా అవంచనియా సంఘటనలు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలన్నారు.

**భద్రతా ఏర్పాట్లు ఇలా**

శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో 1500 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి మండలానికి ఇన్స్పెక్టర్ స్థాయి అధికరితో ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు, రూట్ మొబైల్స్ = 57 ,క్విక్ రియాక్షన్ టీమ్స్ 13 , స్ట్రయికింగ్ ఫోర్స్ 06 , స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ 02 ,కేంద్ర,ఇతర బలగాలు, ట్రైనీ కానిస్టేబుల్స్ కూడా ఉపయోగిస్తున్నామని తెలిపారు.

జిల్లా లోని పోలింగ్ కేంద్రాల వివరాలు
1.మొత్తం పోలింగ్ ప్రాంతాలు :318
2.పోలింగ్ కేంద్రాలు :560
3.క్రిటికల్ ప్రాంతాలు :48
4.క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు :58

**ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి స్వాధీన పరుచుకున్న వివరాలు**

1.ఇప్పటివరకు స్వాధీనపరచుకున్న నగదు 82,11,362/- రూపాయలు.
2. లిక్కర్ లీటర్ల లో 1664.93 సుమారుగా అంచనా విలువ 10,20,222 /-రూపాయలు.
3.గంజాయి 16 కేసులు నమోదు చేసి, 9 కిలోల 209 గ్రాముల గంజాయి
4.జిల్లాలో ఇప్పటివరకు 446 కేసులలో 1078 మందిని బైండోవర్ చేయడం జరిగింది.
5.82 ఎన్ బిడబ్ల్యు ఎగ్జిక్యూట్ చేయడం జరిగింది.
6.ఎన్నికల నియమావళి ఉల్లంఘనాలపై 16 నమోదు కావడం జరిగింది.
7.జిల్లా లో ఉన్న మొత్తం 23 ఆయుధములు డిపాజిట్ కాబడినవి.

ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన వారు స్థానికంగా ఎవరు ఉందరాదని, లాడ్జీలు, గెస్ట్‌హౌస్‌లు, హోటళ్ళలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు, రాజకీయ పార్టీల వారు ఉండకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# కథంబాపూర్ గ్రామంలో అక్రమంగా ఇసుకను తరలింపు

**భవన నిర్మాణ ఫ్లెక్సీలతో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వైనం**
**వెంటనే అక్రమాల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్**
**గ్రామ ప్రజలతో కలిసి లారీలను అడ్డుకున్న దాసరి ఉష**






సుల్తానాబాద్ మే 12 (ప్రజా జ్యోతి)సుల్తానాబాద్ మండలంలోని కదంభాపూర్ గ్రామంలో భవన నిర్మాణ ఫ్లెక్సీలతో కూడి లారీల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నా వారి పై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సుల్తానాబాద్ మండలంలోని కదంభాపూర్ గ్రామంలో గత కొంత కాలంగా లారీలో భవన నిర్మాణ ఫ్లెక్సీలతో విచ్చలవిడిగా ఇసుకను తరలిస్తున్నారని, ఇదేంటి ఎదురు తిరిగిన గ్రామ యువకులు, ప్రజల పై ఎదురుదాడికి దిగుతూ భయాందోళనలకు గుర్తిస్తున్నారని ఆరోపించారు. లారీల డ్రైవర్లను వివరణ కోరగా జిన్నా శ్రీనివాస్ రెడ్డి ( జెఎస్ ఆర్ ) వి అని తెలిపారని అన్నారు.వీరికి పోలీసుల సహకారం కూడా ఉండవచ్చునని వీరి సహకారంతో ఇదంతా చేస్తున్నారా అనే అనుమానం కలుగుతోందని అన్నారు, సంబంధిత అధికారుల పేర్లు వాడుకున్నా జె ఎస్ ఆర్ పై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పెద్దపల్లి లో చాలా ప్రాంతాలలో ఇసుక మాఫియా నడుస్తుందని .ఇలా ఇసుక, మట్టి తరలింపును ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తూ వాతావరణాన్ని దెబ్బతీస్తున్నారని, రోడ్డు పై ఇసుక లారీలు, ట్రాక్టర్లు ఓవర్ స్పీడ్ తో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని ఇసుక రవాణాను అరికట్టాలని, అక్రమంగా ఇసుకను తరలిస్తున్నా లారీల డ్రైవర్లు,జె ఎస్ ఆర్ పై చర్యలు తీసుకోవాలని, వీరికి సహకరించిన అధికారుల పై విచారణ జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రఫిక్, వహీద్, తోట వెంకటేష్ పటేల్, అరెల్లి అజయ్ మనోజ్ పటేల్, భూమేష్ నాయకులు , గ్రామ ప్రజలు, యువకులు, , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల మట్టి విచ్చలవిడిగా అక్రమంగా మట్టి తరలింపు



**చోద్యం గా చూస్తున్న ప్రభుత్వ అధికారులు**

జమ్మికుంట, మే12( ప్రజా జ్యోతి): ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామంలోని చెరువులో కంచె గోవర్ధన్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చెర్లమట్టిని గృహాలకు తరలిస్తున్నారు. ఈ విషయమై మండలాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కానీ చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్ చైర్మన్ బండి మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు..కనగర్తి గ్రామానికి చెందిన చెర్లు కుంటలను 2022 నుండి రెండు సంవత్సరాలుగా దొంగతనంగా చెరువులోని మట్టిని అమ్ముకుంటూ అధికారులను రాజకీయ పార్టీ నాయకులకు, అధికారులకు ముడుపులు చెల్లిస్తూ చెరువుల మట్టి అన్యక్రాంతం చేస్తున్నాడని ఆరోపించారు.. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మల్లేష్ కోరారు. చెరువు లో మట్టి తీసే జెసిబి, ట్రాక్టర్లకు సరైన పత్రాలు లేవని గ్రామాలలో విచ్చలవిడిగా అక్రమ మట్టి మాఫియా గ్రామాల్లో కొనసాగుతుందని ప్రతి సంవత్సరం ఎండాకాలం వచ్చిందంటే చెరువులో నీరు ఎండిపోగానే ఈ అక్రమ మట్టి మాఫియాకు తెరలేప్తు గ్రామంలో ఉన్న చెరువులను నిబంధనలకు విరుద్ధంగా మట్టి తీసి తలిస్తున్నారని అన్నారు. ఈ విషయమై తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి భాద్యుల పై, ఎలాంటి పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మల్లేష్ కోరారు.



# సిరిసిల్ల వస్త్ర ప్రపంచానికి మంచి రోజులు రానున్నాయా..!

- **దశాబ్ద సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరికినట్లేనా..!**
- **సంవత్సరం పొడవునా పని ఉండేవిధంగా మంత్రి పొన్నం చొరవ**
- **బతుకమ్మ చీరల పాత బకాయిలు 50 కోట్లు, రెండవ దశలో 100 కోట్ల విడుదల**
- **పూర్తి బకాయిలను ఈ నెల చివర లోపు విడుదల చేస్తామని హామీ**
- **చేనేత కార్మికుల హర్షం**



సిరిసిల్ల, మే 12, (ప్రజాజ్యోతి): దశాబ్దాలుగా పనులు లేక ఇబ్బందులు పడుతున్న సిరిసిల్ల చేనేత కార్మికులకు శాశ్వత పరిష్కారం దొరికినట్టు తెలుస్తుంది. గత ప్రభుత్వం ఇచ్చిన దానికన్నా అదనపు పని కల్పించడంతో పాటు , ఆర్థిక వృద్ధి చెందేలా మంత్రి పొన్నం ప్రభాకర్ గారి కృషితో దక్షిణ మధ్య రైల్వేకి సంబంధించిన ఉద్యోగుల బట్టలతో పాటు తదితర అవసరాలకు సంబంధించిన ఆర్డర్స్ సిరిసిల్ల చేనేత కార్మికులకు ఇవ్వడానికి సూత్రప్రాయంగా అంగీకారం తెలిపినట్లు సమాచారం. ఈ ఒప్పందం వల్ల సిరిసిల్లలో వేలాది చేనేత కుటుంబాలకు సంవత్సరం పొడవునా పని ఉండేలా మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకున్నారు. దీని వల్ల చేనేత కార్మికులకు ఇక నుండి పని లేదనే సమస్య ఉండదు. ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో ప్రభుత్వం జీవో నెంబర్ 1 జారీ చేసింది. ప్రభుత్వంకి, స్కూల్ లకి వివిధ డిపార్ట్మెంట్ లకి అవసరమైన గుడ్డను చేనేత కార్మికుల వద్ద కొనేల జీవో నెంబర్ 1 నీ తీసుకొచ్చారు. దీనికి తోడు గత ప్రభుత్వంలో సిరిసిల్ల చేనేత కార్మికులకు బతుకమ్మ చీరల ఆర్డర్ మాత్రమే వచ్చేవి. సిరిసిల్ల బతుకమ్మ చీరలకు సంబంధించిన పాత బకాయిలు 350 కోట్ల మేర ఉండడం వల్ల చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమాచారం తెలుసుకొని ఇప్పటికే పలుమార్లు చేనేత కార్మికులతో చర్చలు జరిపిన మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి శాసనసభ సభ్యులు మెడిపల్లి సత్యం, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కెకె మహేందర్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. బతుకమ్మ చీరల పాత బకాయిలు 20 రోజుల వ్యవధిలోనే మొదటి దశలో 50 కోట్లు , రెండవ దశలో 100 కోట్ల రూపాయలను విడుదల చేశారు. పూర్తి బకాయిలను ఈ నెల చివర లోపు విడుదల చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి తనయుడు కీలక మంత్రిగా ఉన్న కేటీఆర్ సైతం నిధులు విడుదల చెపించకపోవడం, ఇప్పుడు హామీ ఇచ్చిన మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో నిధుల విడుదల జరగడంతో చేనేత కార్మికులు మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు చెబుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు తాజాగా ఎప్పటికీ పని ఉండేలా దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగులకు అవసరమైన బట్ట ఆర్డర్స్ సిరిసిల్ల చేనేత కార్మికులకు రావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బైక్ రైడ్

**హోటల్ లో టీ తాగుతూ ముచ్చట్లు**



వేములవాడ, మే 12, (ప్రజాజ్యోతి): వేములవాడ తిప్పాపూర్ బస్ స్టాప్ నుండి వేములవాడ రాజన్న ఆలయం వరకు వేములవాడ పట్టణంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ బైక్ రైడ్ చేశారు. స్వయంగా బైక్ నడుపుతూ వేములవాడ ప్రజలను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకట్టుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నడుపుతున్న బైక్ పై వెనకాల కూర్చొని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం ఓ హోటల్ చాయ్ తాగుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటించారు.

# ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు సకల ఏర్పాట్లు పూర్తి

- **2 అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 547 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణ**
- **పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి**
- **ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి**
- **సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు**
- **డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద పోలింగ్ సామాగ్రి పంపిణీ వేళ అప్రమత్తంగా ఉండాలి**
- **కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి**
- **సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ సెగ్మెంట్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల తనిఖీ**





రాజన్న సిరిసిల్ల, మే 12, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి సిరిసిల్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వేములవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈ.వి.ఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వుపోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మీడియాతో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి మాట్లాడుతూ, మన జిల్లాలో ఉన్న 2 అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మొత్తం 547 పోలింగ్ కేంద్రాలలో 4 లక్షల 72 వేలకు పైగా ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తప్పనిసరిగా మే 13న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన చల్లని త్రాగునీరు, క్యూలైన్ల వద్ద టెంట్లు, టాయిలెట్ ఇతర వసతులు కల్పించామని అన్నారు. దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్, ట్రై సైకిళ్లు ఏర్పాటు చేశామని అన్నారు. వేసవి దృష్ట్యా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేకంగా కూలర్ ఏర్పాటు చేశామని, పారామెడికల్ బృందాలు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అందుబాటులో ఉన్నాయని, వీరికి అదనంగా మొబైల్ పారామెడికల్ బృందాలను సైతం సిద్ధం చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.



జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలు మన పోలీసు అధికారుల తో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. 50 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించామని అన్నారు. వేసవిలో ఎండల దృష్ట్యా భారత ఎన్నికల కమిషన్ పోలింగ్ సమయాన్ని సాయంత్రం 6 గంటల వరకు పొడగించిందని, సిరిసిల్ల వేములవాడ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ ముగిసిన తర్వాత రిసెప్షన్ కేంద్రాల వద్ద పోలింగ్ సామాగ్రి సేకరించి వాటిని కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కాలేజీలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములకు తరలిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా విస్తృతంగా ఓటు ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ లైవ్ సెక్టర్ ఆఫీసర్ జిపిఎస్ ట్రాకింగ్ వాహనాల వివరాలు పరిశీలించారు.

# లోక్ సభ ఎన్నికలకు సిద్ధం

- **పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసిన అధికారులు**
- **పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది**
- **పర్యవేక్షించిన కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**



జగిత్యాల ప్రతినిధి, మే 12 (ప్రజాజ్యోతి) : జిల్లాలో లోక్ సభ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. లోక్ సభ ఎన్నికల పోలింగ్ సామగ్రి, ఓటింగ్ యంత్రాల పంపిణీ ప్రక్రియను పూర్తి చేశారు. ఇందుకు గాను జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా నేతృత్వంలో సర్వం సిద్ధం చేసిన అధికార యంత్రాంగం సోమవారం నాటి పోలింగ్ ప్రక్రియకు ముందు రోజు ప్రక్రియను ఆదివారం ఉదయం 7 గంటల నుండే ప్రారంభించారు. మధ్యాహ్నం నుండి పోలింగ్ సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు బయలుదేరి వెళ్లారు. జగిత్యాల నియోజకవర్గానికి జగిత్యాల మినీ స్టేడియంలో, ధర్మపురి నియోజకవ ర్గానికి ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, కోరుట్ల నియోజకవర్గానికి కోరుట్ల ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఓటింగ్ యంత్రాలు, సిబ్బందిని తరలించేందుకు 295 వాహనాలు అధికారులు సిద్ధం చేశారు. అందులో సెక్టార్ అధికారులకు 80 కార్లు, పోలింగ్ సిబ్బంది తరలించేందుకు 85 బస్సులు, 139 మినీ బస్సులు, 22 ఇతర వాహనాలున్నాయి. పోలింగ్ అనంతరం ఓటింగ్ యంత్రాలు తరలించేందుకు 7 కంటైనర్లను సిద్ధంగా ఉంచారు. జిల్లాలో ఎన్నికల విధుల్లో 1,104 మంది పోలింగ్ అధికారులు, 1,104 సహాయ పోలింగ్ అధికారులు, 2,208 మంది ఇతర సిబ్బంది, 116 మంది మైక్రో అబ్జర్వర్లు పాల్గొంటున్నారు. జిల్లాలో నియోజకవర్గాల వారీగా కోరుట్లలో 1,261, జగిత్యాలలో 1,227, ధర్మపురి 1,014, చొప్పదండి నియోజకవర్గంలోని మల్యాల, కొడిమ్యాల మండలాల్లో 517 మంది, వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి, కథలాపూర్ మండలాల్లో 431 మంది అధికారులు, ఉద్యోగులు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. ధర్మపురి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర, జగిత్యాల కేంద్రంలో ఆర్డీవో పి.మధుసూదన్, కోరుట్ల నియోజకవర్గంలో ఆర్డీఓ ఆనంద్ కుమార్లు పర్యవేక్షణ గావిస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష జగిత్యాల పంపిణీ కేంద్రం వద్ద అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి, పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు, సిబ్బంది కలిసి తరలివెళ్లే వాహనాలను పర్యవేక్షణ చేశారు. ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**నేడు కార్మికులకు వేతనంతో కూడిన సెలవు**

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఈనెల 13న కార్మికులందరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు ప్రకటించినట్లు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సురేంద్ర కుమార్ ప్రకటనలో తెలిపారు. ఏదైనా వ్యాపారం, వాణిజ్యం, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర సంస్థల్లో ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరూ ఓటు వేసేందుకు వీలుగా పోలింగ్ రోజు సెలవు ప్రకటించినట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



## ప్రమాదవశాత్తు రైలు ఢీకొని వ్యక్తి మృతి



జమ్మికుంట, మే12( ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణంలోని రైల్వే స్టేషన్ లో ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొని వ్యక్తి మరణించిన సంఘటన చోటుచేసుకుందని ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి తిరుపతి తెలిపారు.. ఆదివారం ఉదయం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి నివాసి కల్లెపల్లి వెంకటరత్నం వయస్సు 45 సంవత్సరాలు టైల్స్ షాప్ వ్యాపారం చేసే వ్యక్తి రైల్వేస్టేషన్ రెండవ ప్లాట్ ఫారం కి దగ్గరలో ఇంటికీ వెళ్ళడానికి రైలు పట్టాలు దాటే క్రమములో ప్రమాదవశాత్తుగా గుర్తు తెలియని రైలు బండి ఢీకొనగా మృతి చెందాడని అన్నారు... మృతినికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని, ఇట్టి కేసుని తిరుపతి రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

## 2 కోట్ల 14 లక్షలకు పైగా నగదు జప్తు, 2 కోట్ల 8 లక్షలకు పైగా విడుదల

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -12: పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు 2 కోట్ల 14 లక్షల 4 వేల 742 రూపాయలను జప్తు చేసి, సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ 2 కోట్ల 8 లక్షల 13 వేల 242 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 13 లక్షల 80 వేల 460 రూపాయలు, చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 12 లక్షల 96 వేల 750 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 61 లక్షల 77 వేల 722 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 19 లక్షల 5 వేల 20 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 33 లక్షల 44 వేల 790 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి 32 లక్షల 14 వేల 790 రూపాయలు, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 47 లక్షల 42 వేల 690 రూపాయలు జప్తు చేయగా, ఆధారాలను పరిశీలించి 45 లక్షల 42 వేల 690 రూపాయలు, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 25 లక్షల 57 వేల 310 రూపాయలు జప్తు చేయగా, ఆధారాలు పరిశీలించి 22 లక్షల 95 వేల 810 రూపాయలు నగదును విడుదల చేశామని అన్నారు. సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 5 లక్షల 91 వేల 500 రూపాయలు విడుదల చేయలేదని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.